హైదరాబాద్ వార్త

# వర్షం పడితే భయం.. భయం

**కంచెల్లేని ట్రాన్స్‌ఫార్మర్లు, మూతలు లేని ఫ్యూజ్ బాక్స్‌లు**

**పలుప్రాంతాల్లో ఇండ్లను ఆనుకుని కరెంట్ స్థంబాలు**

**గాలివానకు నిప్పులు చిమ్ముతున్న విద్యుత్‌తీగలు**

**అధికారుల నిర్లక్ష్యంతో పొంచివున్న ప్రమాదాలు**



హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త: ఓల్డ్ మలక్‌పేట్‌లో చేతికందేలా విద్యుత్‌తీగలు.. ఉప్పుగూడలో భవనాలకు అనుకుని హైటెన్షన్ వైర్లు.. కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు. వారసిగూడ అంబర్‌నగర్‌లో అస్తవ్యస్తంగా తీగలు.. ఇక్కడే కాదు నగర వ్యాప్తంగా ఇదే పరిస్థితి.. విద్యుత్‌వైర్లు యమపాశాలుగా మారాయి. వర్షాలు పడినప్పుడు స్తంభాలు షాక్‌కొడుతున్నాయి. గాలిదుమారం వస్తుందంటే స్థానికులకు హడలే. తీగలు ఎక్కడ తెగిపడతాయే.. ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయంభయంగా గడుపుతున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. కనీసం ఫిర్యాదులపై కూడా స్పందించడం లేదు. కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు చెత్తకుప్పలుగా మారుతూ షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు, విద్యుత్‌తీగలు ఒకదానికొకటి తాకుతున్నాయి. గాలివానకు చెట్ల కొమ్మలు విరిగతి తీగలపై పడటం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిల్‌షుఖ్‌నగర్ మన్సూరాబాద్ వీకర్‌సెక్షన్ కాలనీలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఇళ్లమీది నుంచి తీగలు వెళ్తున్నాయి. స్థానికులు ఫిర్యాదులు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు. తీగలు వేలాడుతుండటంతోగాలి దుమారానికి ఒకదానికొకటి రాసుకుని మంటలు వస్తుండటంతో తీగలకు రాళ్లు కట్టిన పరిస్థితులున్నాయి.

**మృత్యు ఘంటికలు..** నగరంలో వందల సంఖ్యలోట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ చర్యలు లేకుండా ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ భవానీకాలనీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్నవీధిలో హైటెన్షన్ వైర్లు ఇళ్ల పైనుంచే వెళ్లడంతో వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆకాలనీవాసులు భయంతో వణికిపోతున్నారు. ఇళ్లపైనుంచి వెళ్తున్న విద్యుత్ హైటెన్షన్ వైర్లను తొలగించాలని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ వేయాలని భవానీ కాలనీ వాసులు కోరుతున్నారు. సైదరాబాద్ భూలక్ష్మీ నగర్ హరిజనబస్తీలో సుమారు 115 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఒక్కడ ఇళ్లపై హైటెన్షన్ కరెంట్ తీగలు ఉండటంతో తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. విద్యుత్ స్థంబాలనుంచి మంటలు రావడం. షార్ట్‌సర్క్యూట్‌తో గృహోపకరణాలు కాలిపోవడం, గోడలు పట్టుకుంటే షాక్‌కొట్టడం వంటి సమస్యలతో బస్తీవాసులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు చెప్పినా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. అంబర్‌పేట్ ప్రేమ్‌నగర్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షానికి విద్యుత్ స్తంభం కూలిపోయింది. గోల్నాక, కాచిగూడ, నల్లకుంట, బాగ్ అంబర్‌పేట్ ప్రాంతాల్లోని విద్యుత్ స్థంబాలు తప్పుపట్టి ప్రమాదంగా మారాయి. వర్షాల నేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రమాదం నెలకొంటుందోనని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఓ బహుళ అంతస్తుల నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతో కుంగిన రోడ్డు

మూసాపేట, జూన్ 28, ప్రభాతవార్త : హైదర్‌నగర్ డివిజన్‌లో ఓ బహుళ అంతస్తుల నిర్మాణ సంస్థ సెల్లార్ తీసుటలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడంతో దాని ప్రక్కనే ఉన్న ప్రజలు వచ్చిపోయే రహదారి దాదాపు సగం వరకు కూలింది. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ చుట్టు ప్రక్కల అపార్ట్‌మెంట్‌లలో నివసించే ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురవడంతో నిర్మాణ సంస్థపై గొడవకు దిగడం జరిగింది. చుట్టు ప్రక్కల నివసించే ప్రజలు మేము మొదటి నుంచి జరగబోయే ప్రమాదం గురించి చెబుతున్నప్పటికీ ఎవరు పట్టించుకోలేదని తక్షణం ఆ నిర్మాణ సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పూర్తి సెట్ బ్యాక్‌లు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారులపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో డిటోనేటర్లు పెట్టడం వల్లనే ఇలా జరిగిందని కొంతమంది చెప్పడం జరిగింది. జరిగిన ప్రమాదంపై కూకట్‌పల్లి టౌన్‌ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాణిని వివరణ కోరగా నిర్లక్షంగా పనులు చేస్తున్న ప్రణీత్ సంస్థకు నోటీసులు జారీ చేసినట్లు తెలియజేశారు.

## మూడురోజులపాటు 'ఉభయ వేదాంత పండిత సభలు'

హైదరాబాద్,జూన్ 28,ప్రభాతవార్త: శ్రీవైష్ణవ సేశా సంఘం, సత్సంప్రదాయ పరిరక్షణ సభ ట్రస్ట్, ఉభయవేదాంత పండిత పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో జూర్30, జూలై 1,2 తేదీల్లో ఎల్‌బినగర్‌లోని శ్రీవైష్ణవ సేవా సంఘం భవనంలో "ఉభయ వేదాంత పండిత సభలు నిర్వహించనున్నారు. తొలిరోజు శుక్రవారం సాయంత్రం 5గంటలకు జరిగే ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి హాజరుకానున్నారు. అలాగే శనివారం జూలై 1న జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శిరిశినహాల్ వెంకటాచార్య స్వామి జూలై 2న జరిగే ముగింపు కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ ,రాష్ట్రప్రభుత్వ సలహాదారు కె.వి రమణాచారి హాజరుకానున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈకార్యక్రమానికి సభా సంచాలకులుగా చిలుకమర్రి నాధాచార్యులు, శ్రీవైష్ణవసంగం, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భాష్యం యధుమోహన్, ప్రధాన కార్యదర్శి సేనాపతి మోహన్, కోశాధికారి సముద్రాల బద్రీనాథ్, కార్యవర్గ సభ్యులు వ్యవహరించనున్నారు.

# షాపింగ్ మాల్స్‌లో భద్రత ఏదీ?

**నామమాత్రంగానే సెక్యూరిటీ సిబ్బంది**

**తనిఖీలూ అంతంత మాత్రమే**

**ఆయుధంతో వచ్చినా పట్టుకోలేరు**

**అనుకోని సంఘట జరిగితే అంతే సంగతులు**



హైదరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త: షాపింగ్ చేయాలన్నా..సినిమా చూడాలన్నా నగర వాసుల అడుగులు మాల్స్‌వేపే పడతాయి.బ్రాండెడ్ షాపుల్లో కొనుగోలు చేసే వస్తువుకు మన్నిక ఉంటుదని చాలా వరకు నగర వాసులు మాల్స్‌కే వెళుతుంటారు.కానీ రోజూ వందల సంఖ్యలో వచ్చే వినియోగదారుల రక్షణ విషయంలో మాత్రం మాల్స్ నిర్వాహకులు, షాపింగ్ కాంప్లెక్స్‌ల యాజమాన్యాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయి.నిబంధనలను పాతరేస్తూ అద్దెకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు.ప్రవేశద్వారాల్లో మెటల్ డిటెక్టర్‌లు ఉన్నా అవి అలంకారప్రాయమే.. నిత్యం షాపింగ్‌కు వచ్చిపోయే వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేయాల్సిన సిబ్బంది కూడా తక్కువగా ఉంటుండటంతో తూతూమంత్రంగా తనిఖీలు చేసి పంపిస్తున్నారు.షాపింగ్ చేసే వారితో ఆసాంఘీక శక్తులు కూడా లోపలికి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీసులు ఎప్పటికప్పుడు నోటీసులు ఇస్తున్నప్పటికీ నిర్వహకులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. ముఖ్యంగా బంజారాహిల్స్,జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లు,భారీ రెస్టారెంట్లు పబ్‌లు భద్రతను నిబంధనలను గాలికొదిలేస్తున్నారు.

దిల్‌షుఖ్‌నగర్,ఆమీర్‌పేట్,కూకట్‌పల్లి,బంజారాహిల్స్ ప్రాంతాల్లో షాపింగ్ మాల్స్‌కు కొదవలేదు.వీటితో పాటు ఈప్రాంతాల్లో పేరొందిన రెస్టారెంట్లు, వివిధ కంపెనీల షోరూంలు అనేకంగా ఉన్నాయి. నిత్యం వందలాది మంది షాపింగ్ కోసం వివిధ ప్రాంతాలనుండి ఈప్రాంతాలకు వస్తుంటారు.పేరుగాంచిన మల్టీప్లెక్స్ థియేటర్స్,మాల్స్‌వద్ద అరడజను మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నా..పూర్తిస్థాయిలో లోపలికి వచ్చే వారిని తనిఖీలు చేయకుండా వదిలేస్తున్నారు. దీనివల్ల అక్కడ భద్రతా సిబ్బంది ఉన్నా..లేకున్నా ఒక్కటే అన్న విధంగా మారింది. ఇందేంటని అక్కడ భద్రతా సిబ్బందిని అడిగినా శుక్ర,శని,ఆది వారాల్లో సాధ్యం కాదు.వందలాది మంది ఒకే సారి రావడంతో మేమేమీ చేయలేమని నిర్మోహమాటంగా చెబుతున్నారు. వేలాది రూపాయలు పెట్టి షాపింగ్ కోసం వెళ్తున్న నగవాసులకు కనీస భద్రతా చర్యలు కూడా తీసుకోకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అప్పుడప్పుడు లా అండ్ ఆర్డర్ పోలీసులు తనిఖీలు చేస్తున్నా..ఆతర్వాత షరా మామూలే అన్నవిధంగా ఆయా చోట్ల భద్రతా చర్యలు ఉంటున్నాయి. ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకముందే భద్రతా ప్రమాణాలు పాటించి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## పెన్షనర్ల జెఎసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన



జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త: పిఆర్‌సి నియమించాల్సిన అవసరం లేదని సిఎం కెసిఆర్ ఆలోచన చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, కాని రాష్ట్రంలో పెన్షనర్ల వెనుక 30లక్షల మంది ఓటర్లు ఉన్నారననన విషయం ప్రభుత్వం మరిచిపోయినట్లుందని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ కె.లక్ష్మయ్య, సెక్రటరీ జనరల్ టి.సుభాకర్‌రావు, ఫైనాన్స్ సెక్రటరీ బిఎన్‌వివికె.ప్రసాద్ అన్నారు. బుధవారం పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించింది. కాగా జూలై 12న ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా చేపడుతామన్నారు. ఎన్నికైన ప్రభుత్వం ప్రజలందరి కోసం పనిచేయాలన్నది ప్రజాస్వామ్యం లో ప్రాథమిక సూత్రం అని, ఒక సమూహం మొత్తం ఒక పార్టీకి ఓటు వేస్తారని లేదా వేయ్యరని అనుకోవడం సరికాదని, ఓట్ల రూపకంగా ఆలోచిస్తే పెన్షన్లంతా మూడు తరాలకు ప్రాతినిధ్యం వహించేవాళ్ళం, మా తర్వాతి తరం మా పిల్లలు, ఆ తర్వాతి తరం మా మనమలు, మనుమరాండ్రు అంతా కలిపితే తమవెంట 30లక్షల మంది ఓటర్లు ఉన్నారని మరిచిపోవద్దని, రాజకీయ పార్టీలు ముఖ్యంగా సిఎం కెసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయాల గురించి, ఓట్ల గురించి ఆంతవరకు ఆలోచించలేదని, ఇప్పుడు ఆలోచించాల్సి వస్తే, తప్పనిసరిగా ఆలోచిస్తామని హెచ్చరించారు. సిఎం కెసిఆర్ ప్రభుత్వం పెన్షనర్ల బాగోగుల గురంచి, వారి ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచిస్తారని ఆశిస్తున్నామనని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యో గులు, ఉపాధ్యాయులకు ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్లు ఇచ్చి గౌరవించి గుర్తించారని, అదే ఉద్యమంలో ప్రభుత్వ పెన్షనర్లు అందరు విరివిగా పాల్గొని తమ వంతు పాత్ర నిర్వహించారని, పెన్షనర్లకు కూడా 'తెలంగాణ ఇన్సెంటివ్' ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఆలిండియా పెన్షనర్ల నాయకులు డి.సుధాకర్, జి.పూర్ణచందర్‌రావు, సెక్రటరీ జనరల్ సుభాకర్‌రావు, కోచైర్మన్‌లు సూర్యనారా యణ, రాజేంద్రబాబు, వైస్‌చైర్మన్ జ్ఞానేశ్వర్, డిప్యూటీ సెక్ర టరీ జనరల్ ఎం.నర్సింగరావు, ఫైనాన్స్ సెక్రటరీ కృష్ణప్రసాద్, ఎల్.లక్ష్మి, కె.నారాయ ణ రావు, పి.జయప్రకాశ్‌రావు, నెహ్రుప్రసాద్, మదన్‌మోహన్‌రావు, అమర్‌నాథ్ పాల్గొన్నారు.


# పాతబస్తీ బోనాలకు 250కోట్లతో ఏర్పాట్లు

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

చార్మినార్,జూన్ 28 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో జూలై నెల 16వ తేదీన అత్యంత వైభవంగా జరగనున్న ఆషాడ బోనాల జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాటు చేశామని రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సాలార్‌జంగ్ మ్యూజియంలోని ఆడిటోరియంలో బుధవారం పాతబస్తీ బోనాల జాతర ఉత్సవాల నిర్వాహణ ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,దేవాలయాల కమిటిల ప్రతినిధులతో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే నెల 16వ తేదీన పాతబస్తీలో జరగనున్న బోనాల జాతర ఉత్సవాల నిర్వాహణకు 250 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ఎంతో వైభవంగా నిర్వహించాల న్న ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలు మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించారని, వైభవంగా బోనాల జాతర ఉత్సవాలను జరుపుకునేందుకు వివిధ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం 15 కోట్ల రూపాయలు విడుదల చేసిందని ఆయన తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా అన్ని వసతులు కల్పిస్తున్నామని, పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయటం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు శంకర్ యాదవ్ అలె.భాగ్యలక్ష్మీ, ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ అలె.భాస్కర్ రాజ్,డిసిపి సాయి చైతన్య,దేవాదాయల శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ,జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్, ట్రాఫిక్ డిసిపిఅశోక్ కుమార్,టూరిజం ఎండి మనోహర్,ఎస్ఇ అబ్దుల్ రెహ్మాన్,డిఇ లింగయ్యగౌడ్‌తో పాటు పాతబస్తీకి చెందిన వివిధ దేవాలయాల కమిటిల ప్రతినిధులు పాల్గొన్నారు.





నగరంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు

## హాస్టల్ సౌకర్యం కోసం ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలి

**లేని పక్షంలో ప్రగతి భవన్ ముట్టడిస్తాం**



సమావేశంలో మాట్లాడుతున్న వేముల రామకృష్ణ

సైఫాబాద్, జూన్ 28 ప్రభాతవార్త: బిసి విద్యార్థులు హాస్టల్స్‌లో చేరడానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన అన్‌లైన్ విధానంతో బిసి విద్యార్థులు ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని దీన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టి విద్యార్థులకు లేనటువంటి అన్‌లైన్ విధానం ఒక్క బిసి విద్యార్థులకే ఎందుకని ఆయన ప్రశ్నించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్‌లైన్‌లో అప్లై చేసిన విద్యార్థులకు వారం, పదిరోజులు గడిచినప్పటికి సరైన సమాచారం రావడం లేదన్నారు, దీంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన అమ్మాయిలు పలు ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. కళాశాల సమీపంలోనే హాస్టల్ సౌకర్యం విద్యార్థులకు తక్షణమే కల్పించాలని, అన్‌లైన్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేవలం బిసి సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ అన్‌లైన్ విధానం వచ్చిందన్నారు. ప్రభుత్వం తక్షణమే అన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి విద్యార్థులందరికి కళాశాల సమీపంలోనే హాస్టల్ సౌకర్యం కల్పించాలని, లేని పక్షంలో వేలాది మంది విద్యార్థులతో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని రామకృష్ణ హెచ్చరించారు. ఈ సమావేశంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షుడు అనంతయ్య, ఓయూ లా కాలేజీ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు సాయిగౌడ్, నిజాం కళాశాల సంఘం అధ్యక్షుడు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## విఠలేశ్వర స్వామి ఆలయంలో గోపూజతో ఉత్సవాలు ప్రారంభం



విఠలేశ్వర స్వామి ఆలయంలో గో పూజతో ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఆలయకమిటి నిర్వాహకులు కిషన్‌యాదవ్,పి.మాణిక్‌రావు తదితరులు

బేగంబజార్,జూన్ 28ప్రభాతవార్త: భక్తుల కోరికలు తీర్చే ఆలయంగా జంగల్ విఠోభా స్వామి(పాండురంగస్వామి) ఉస్మాన్ షాహి విఠల్ నగర్‌లో ఉన్న చారిత్రాత్మకమైన ఆలయంగా ప్రసిద్ధిగాంచింది. ఇక్కడ పూజలు చేస్తే కోరికలు ఫలిస్తాయని భక్తులకు అత్యంత విశ్వాసం ఉన్నందున ఈ ఆలయానికి భక్తులు నిత్యం పెద్ద ఎత్తున్న తరలి వస్తుంటారు.ఈ ఆలయం ఎదురుగానే హన్‌మాన్ మందిరం ఉంది. ఇక్కడ ప్రతి యేటా ఆషాడ మాసంలో ఏకాదశి పూజలతోపాటు రథోత్సవంతోపాటు పాండు రంగ స్వామి వారి బ్రహ్మోత్సవములు పది రోజుల పాటు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తారు.జంగల్ విఠోభా దేవాలయానికి ఎంతో చరిత్ర ఉంది.బుధవారం జంగల్‌విఠోభా దేవాలయంలో సంప్రదాయ ప్రకారం గోపూజ చేసి ఉత్సవాలను విఠలేశ్వర బాల భక్త సమాజం అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్,ప్రధాన కార్యదర్శి పి.మాణిక్‌రావు, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్,ఉపాధ్యక్షులు గోవింద్ మహారాజ్ పలువురు కమిటి ప్రతినిధులు పాల్గొన్ని ఉత్సవాలను ప్రారంభించారు.28వ తేదిన తెల్లవారు జామున మహాభిషేకం,పూజహారతి,మహానైవైద్యం,రాత్రి ఏడు గంటలకు పల్లకిసేవ,స్వామి వారికి ఊయలలో(ఊంజల్)సేవ,వేదసేవ,విఠలేశ్వర బాలభక్త మండలివారిచే భజనలు,కీర్తనలు నిర్వహించారు.విఠలేశ్వర రుక్మాబాయి రథోత్స ఊరేగింపుకు తెలంగాణ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్,ఎమ్మెల్యే టి.రాజాసింగ్,మాజీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, వివిధ పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, నాయకులు స్వామి పూజలు చేసేందుకుగాను విచ్చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్ ముదిరాజ్,కట్ట రమేష్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

### తెలంగాణ ఫుడ్‌కార్పొరేషన్‌లో కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: తెలంగాణ ఫుడ్‌కార్పొరేషన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హామీ ఇచ్చారు. తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ అధికారిక వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో ప్రతినిధి బృందం మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగానికి ప్రాధాన్యత : హోంమంత్రి



ఉస్మానియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన మంత్రి మహమూద్ అలీ తదితరులు

అఫ్జల్‌గంజ్, జూన్ 28ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వైద్య రంగానికి కోసం కోట్లా రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు.ఉస్మానియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటారాలజీ విబాగాన్ని కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్,స్త్రీశిశు సంక్షేమ శాఖ కమీషనర్ భారతి హోళికేరి,ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ నాగేందర్,ప్రిన్సిపల్ డాక్టర్‌శశకళారెడ్డిలతో కలిసి ప్రారంభించారు.అనంతరం రక్తపోటు పరీక్షలను చేయించుకున్నారు.జిహెచ్‌ఎంసి బ్లాకులో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆపరేషన్ థియేటర్,ఓపి భవనంలో పెయిన్ క్లీనిక్‌ను ప్రారంభించారు.ఈ సందర్బంగా హోంశాఖ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత వైద్యరంగానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించి, నగర శివారుల్లో నాలుగు వైద్య కళాశాలకు శంఖుస్థాపన చేశారని గుర్తు చేశారు. వందేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు శిథిలమై పోవడంతో ముఖ్యమంత్రి స్వయంగా ఆసుపత్రిని సందర్శించారన్నారు.భవనం వారసత్వ, సంపద జాబితలో ఉండటంతో నూతన భవన నిర్మాణం నిలిచిపోయిందన్నారు.ఉస్మానియా ఆసుపత్రిలో నిష్ణాతులైన,వైద్య నిపుణులు ఎంతో మంది పేద రోగులకు,వైద్యసేవలు చేస్తున్నారని వారిని అభినందించారు. ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ మాట్లాడు తూ 75లక్షలతో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ ఆధునీకరించినట్లు వివరించారు. వివిధ విభాగాలకు చెందిన ప్రొఫెసర్లు మధుసూధన్,రాకేష్ సహాయ్,పాండునాయక్,మల్లికార్జున్,అదనపు సూపరిండెంటెంట్ డాక్టర్ త్రివేణి,పస్ట్ ఆర్.ఎం.ఓ డాక్టర్ బి.శేషాద్రి,జూనియర్ వైద్యులు,పారామెడికల్ సిబ్బంది,ఆర్.ఎం.ఓ మహ్మద రఫీ తదితరు లు పాల్గొన్నారు.

## పాతబస్తీలో జోరుగా గొర్రెలు, పొట్టేళ్ల అమ్మకాలు



చార్మినార్, జూన్ 28 ప్రభాతవార్త : బక్రీద్ సందర్బంగా హైదరాబాద్ పాత బస్తీలో జోరుగా గొర్రెలు,పొట్టేళ్ల అమ్మకాలు జరుగుతున్నాయి. పాతబస్తీలో బక్రీద్ వాతారణం కనిపిస్తున్నది. ముస్లింలు రంజాన్, బక్రీద్ పండుగలను ఎంతో ఘనంగా జరుపుకుంటారు.బక్రీద్ సందర్బంగా ఈ నెల 29వ తేదీన పాతబస్తీ చారిత్రక మీరాలం ఈద్గాతో పాటు పలు ఈద్గాలలో లక్షలాది మంది ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నారు.ప్రభుత్వం మసీదులు,ఈద్గాలు వద్ద అన్ని ఏర్పాట్లు చేసింది.గురువారం జరగనున్న బక్రీద్ నేపథ్యంలో పాతబస్తీలోని కిల్వత్, ముర్గీచౌక్,శాలిబండ,భవానీ నగర్,చాంద్రాయణ గుట్ట,బహదూర్‌పుర,సులేమాన్‌నగర్, బార్కస్, సాలార్‌జంగ్ మ్యూజియం రహదారి, డబీర్‌పుర,మొగల్‌పురసంతోష్ నగర్, ఎర్రగడ్డ, రాజేంద్రనగర్, ముషీరాబాద్, సైదాబాద్, చంచల్‌గూడ, మలక్‌పేట్, బోలక్‌పూర్, రియాసత్ నగర్,మీరాలంమండితో పాటు ప్రాంతాలలో ప్రత్యేకంగా టెంట్‌లు ఏర్పాటు చేసి గొర్రెలు,పొటేట్లను విక్రయిస్తున్నారు.తెలంగాణ,ఎపి,మహారాష్ట్రతో పాటు పలు ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన పొట్టేళ్లు,గొర్రెలను వ్యాపారులు బక్రీద్ సందర్భంగా అమ్ముతున్నారు. పొట్టేళ్లు ఎనిమిది వేల రూపాయలు నుంచి 20 వేల రూపాయలు వరకు ధర పలుకుతున్నాయి.పెద్ద పెద్ద కొమ్ములతో భారీగా ఉన్న పొట్టేళ్లు లక్ష రూపాయలు వరకు విక్రయిస్తున్నారు.రాంపూర్,కశ్మీర్,రాజస్థాన్‌లకు చెందిన మేకలకు మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉంది.

## నేడే బక్రీద్

**అకాశానంటున్న పొట్టేలు, మేకల ధరలు**

హైదరాబాద్, జూన్ 28,ప్రభాతవార్త: నేడు భక్రీద్ పర్వదినం..హజ్రత్ ఇబ్రాహీమ్ ,హజ్రత్ ఇస్మాయిల్ అలైహిముస్సలాం త్యాగాలను స్మరించుకునే రోజు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే.. జిల్‌మజ్ మాసంలో పదవరోజు జరుపుకునే అపూర్వమైన పండుగ ఇదే. బక్రీద్ అంటే ఓసందేశం కలిగిన శుభదినం. త్యాగానికి ప్రతీకకగా జరుపుకునే బక్రీద్ పండగను ఈదుల్ జుహా అని కూడా అంటారు. నేటి ఈదుల్ జుహా వేడుకకు ఇప్పటికే ఈద్గాలు, మసీదులను సుందరంగా అలంకరించారు. బక్రీద్ రోజుల ప్రార్థనల ద్వారా జంతువులను బలి ఇవ్వడం ఆచారంగా వస్తుంది.

## కంటోన్మెంట్‌లోని ఈద్గాలను సర్వాంగ సుందరంగా ఏర్పాటు : జంపనప్రతాప్

కంటోన్మెంట్, జూన్ 28 ప్రభాతవార్త: బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీలు కంటోన్మెంట్‌లోని పలు ఈద్గాలలో ప్రత్యే క ప్రార్థనల్లో పాల్గొనే ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాట్లు చేయించినట్లుకంటోన్మె ంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బుధ వారం అయన విలేకర్లతో మాట్లాడుతూ తన బక్రీద్ సందర్భంగా ఈద్గాలను సర్వాంగ సుందరంగా తీర్చిది ద్దాలని సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తెచ్చామ న్నారు. తన విజ్ఞప్తి మేరకు ఈద్గాలను, మజీద్‌లను సర్వాంగందరంగా బోర్డు సిబ్బంది తీర్చిదిద్దారు.

## పి.వి.నరసింహారావుకు 'భారత రత్న' ఇవ్వాలి

సైఫాబాద్, జూన్ 28 ప్రభాతవార్త: బహుభాషా కోవిదుడు, రాజకీయ దురంధరుడు మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు దేశాని, ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' అవార్డును ప్రకటించాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. పి.వి. 102వ జయంతి కార్యక్రమం బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగింది. తొలుత పి.వి. చిత్రపటానికి రాజేశ్వర్‌రావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు పి.వి. ఆనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ప్రగతి పథంలో నడించారని, ఆయన తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలే నేటికి మార్గదర్శకంగా నిలిచాయని కొనియాడారు. పి.వి. జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని, నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి పనిచేశారని, ఏనాడు చిల్లర, దిగజారుడు రాజకీయాలు చేయలేదని, హుందాగా రాజకీయాలు చేశారని ఆయన స్పష్టం చేశారు. ఈ జయంతిలో పార్టీ నాయకులు రాజేష్, విజయ్‌కుమార్‌యాదవ్, సత్యనారాయణ, అంజలి, పద్మ, యాదగిరి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మోడీ పాలనకు మద్దతు పలకాలి: గౌతమ్‌రావు విజ్ఞప్తి



ఇంటింటికి కరపత్రాలను పంచుతున్న గౌతంరావు

హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా బిజెపి చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ జిల్లా సెంట్రల్ జోన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతం రావు గోల్నాక డివిజన్‌లో కమలానగర్‌లో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోదీ 9 ఏళ్ళ పాలనలో సాధించిన విజయాలు, చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముద్రించిన కరపత్రాలను ఆయన ఇంటింటికి పంచారు. ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించారు. మోదీ విజయాలు, అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు ఆయన వివరించారు.

## 29 నుంచి 2 వరకు అంతర్జాతీయ కార్డియాలజీ కాన్ఫరెన్స్

హైదరాబాద్, జూన్ 28,ప్రభాతవార్త: ఈనెల 29 (నేటి నుంచి) జూలై 2వరకు అంతర్జాతీయ కార్డియాలజీ కాన్ఫరెన్‌ను హెచ్ఐసిసి నోవాటెల్‌లో నిర్వహించనున్నట్లు అంతర్జాతీయ కార్డియాలజీ కాన్ఫరెన్స్‌నేషనల్ ఇంటర్వెన్షనల్ కౌన్సిల్ (ఎన్ఎస్ఐసి) 2023 కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఈమేరకు సోమాజిగూడలో ఏర్పాటు చేసిన విలేకరలు సమావేశంలో సిఎస్ఐ,ఎన్ఐసి ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్‌శ్రీధర్ కస్తూరి, టిఎస్ సిఎస్ఐ పూర్వ అధ్యక్షులు డాక్టర్ రాజీవ్ గార్గ్, సిఎస్ఐ ట్రెజరర్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, టిఎస్ఐ అధ్యక్షులు డాక్టర్ విఎసన రామచంద్ర మాట్లాడారు. ఈసమావేశానికి మూడువేల మంది జాతీయ,అంతర్జాతీయ కార్డియాలజిస్టులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇందులో అధునాతన చికిత్స విధానాలపై ప్రజంటేషన్, కార్డియాలజీ సంబంధిత చికిత్సలోలన తాజా పురోగతి చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

## బహుభాషా కోవిదుడు పీవీ

**తెలంగాణ అడ్వకేట్ జేపీసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, జూన్ 28, ప్రభాతవార్త: గొప్ప రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని తెలంగాణ అడ్వకేట్ జేపీసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. బుధవారం పీవీ నరసింహారావు 102 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలకు ఊతం ఇచ్చి భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన పీవీ నరసింహారావు మన తెలంగాణ ముద్దు బిడ్డ కావటం మనకెంతో గర్వకారణమని అన్నారు. ఐటీ పారిశ్రామిక రంగంలో ప్రపంచానికి భారతీయ తలుపులు తెరిచిన ఘనత మన పీవీ నరసింహారావుగారిదేనని గుర్తు చేశారు.

## అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి : మహేశ్వర్ రెడ్డి



1వ వార్డు సంజీవయ్య నగర్‌లో పూజలు చేసస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,జూన్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు సంజీవయ్య నగర్‌లో ప్రసిద్ధిగాంచిన శ్రీ మాతా రేణుక ఎల్లమ్మ 4వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు రాజుకుమార్,ఏ.విజయ్,రవికుమార్, హంసరాజ్, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట మహాంకాళీ దేవస్దాన సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

## బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

**సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

ధర్నాచౌక్, జూన్ 28, ప్రభాతవార్త: మెజార్టీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న బీఆర్ఎస్ నాయకులకు వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా హెచ్చరించారు. బుధవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న బల్కంపేట ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ మంత్రి ఉమ్మివేసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనలో మాంసాహారం భుజించి, పండరీపురంలోని పాండురంగ స్వామిని దర్శించుకోవటం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతోందని తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మంత్రులు భేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఇటువంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా, అందరి మనోభావాలను గౌరవించాలని అన్నారు. అనంతరం సికింద్రాబాద్ పార్లమెంట్ అనుబంధ కమిటీ అధ్యక్ష కార్యదర్శులను ఆయన ప్రకటించారు. ఎస్సీ విభాగం అధ్యక్షునిగా అంబర్‌పేట నియోజకవర్గం నుండి ఎన్.అనిల్, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి నియోజకవర్గం నుండి దానం బాలకృష్ణను నియమించారు. అదే విధంగా టిఎన్‌టియూసీ అధ్యక్షునిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి ఏ.బి.ఆర్.మోహన్, ప్రధాన కార్యదర్శిగా మన్నె బుచ్చయ్య ఎంపిక అవగా, లీగల్ సెల్ అధ్యక్షునిగా అంబర్‌పేట్ నియోజకవర్గం నుండి కే.పరశురాం, ప్రధాన కార్యదర్శిగా సికింద్రాబాద్ నియోజకవర్గం నుండి వెంకటేశ్వరరావును ఎంపిక చేశారు. ఈ సమావేశంలో టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.

## క్రియేటివ్ మల్టీ మీడియాకు అడ్వకేట్ ఫర్ యానిమేషన్ ఎడ్యుకేషన్ అవార్డు

నాంపల్లి, జూన్ 28 ప్రభాతవార్త : యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దాన్ని నేటితరానికి అందజేస్తున్న సంస్థల కృషికి గుర్తింపుగా ఎడ్యుస్పార్క్ గత రెండేళ్లుగా అందిస్తున్న ప్రతిష్టాత్మకమైన అడ్వకేట్ ఫర్ యానిమేషన్ ఎడ్యుకేషన్ అవార్డును దేశంలో అతిపెద్ద, అత్యుత్తమ డిజిటల్ మీడియా క్రియేటివ్ మల్టీమీడియా హైదరాబాద్ కైవసం చేసుకుంది. యానిమేషన్ ఎక్స్‌ప్రెస్ నిర్వహిస్తున్న ఎడ్యుస్పార్క్ సమ్మిట్ అండ్ అవార్డ్సులో భాగంగా ఈ పురస్కారానికి ఈ సంవత్సరానికిగాను ఎంపికైన క్రియేటివ్ మల్టీమీడియా గ్లోబల్ మీడియా ఎడ్యుకేషన్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఉజ్జ్వల్ అనూచౌధురి సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ బి.రాజశేఖర్‌కు అందజేశారు. స్వర్ణయుగంలోకి ప్రవేశం (ఎంటరింగ్ ఏ గోల్డెన్ ఏజ్) పేరిట రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సదస్సులు, చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తమకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ అవార్డు యానిమేషన్ విద్యను దేశంలో ప్రమోట్ చేయడంలో తమ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

## పరిశుభ్రమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి

**కార్పొరేటర్ పావనీ వినయకుమార్**



జిహెచ్ఎంసి కవర్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: బక్రీద్ పండుగ సందర్భంగా గాంధీ నగర్ డివిజన్‌లోని సబర్మతినగర్ బస్తీలోని సుభాని మసీద్ వద్ద ముస్లీం పెద్దలకు, బస్తీ మహిళలకు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ వ్యర్థపదార్థాలను సేకరించే 'జిహెచ్ఎంసి కవర్'లను బుధవారం పంపిణీ చేశారు. ముస్లింల ఆచారాల ప్రకారం వారు చేసే కుర్బానీ అనంతరం వ్యర్థాలను పరిసరాల్లో వేయకుండా పరిశుద్రత పాటిస్తూ జిహెచ్ఎంసి అందించిన 'చెత్తసేకరించే కవర్ల'ను అందించగా మరునాడ చెత్తసేకరించే కవర్లను కార్మికులకు ఇవ్వాలనని, తద్వారా పరిసరాలను పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నగర నేత ఎ.వినయకుమార్, బిజెపి మైనారిటీనే త మహమూద్ ఎస్ఎఫ్ఎ ఆనంద్, స్థానికులు మహ్మద్, హాఫీజ్, ఖదీర్, ఆదిల్, ఖరీంబీ,యుకుఖ్, జబీన్‌బేగం పాల్గొన్నారు.

## కార్మికులకు పెరిగిన జీతాలు అమలు

**బోర్డు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్**



వివరాలు వెల్లడిస్తున్న బోర్డు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్, చిత్రంలో రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పి.నారాయణ

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: హైదరాబాద్ మెంట్రో వాటర్ బోర్డు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సంబంధించిన జీవో 16,60 ద్వారా వేతనాలు అమలు చేసే విధంగా మంత్రి కెటిఆర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, త్వరలోనే కొత్త జీతాలు అమలులోకి వస్తాయని బోర్డు ఎంప్లాయిస్ యూనియన్(బిఆర్‌టియు అనుబంధం) అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ స్పష్టం చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయలో రాష్ట్ర కనీస వేతనాల సలహామండలి చైర్మన్ పి.నారాయణలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కార్మిక, ఉద్యోగులకు సంబంధించి న్యాయపరమైన సమస్యలను పరిష్కరించడంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు ముందుంటారని, బోర్డులో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీవో 11 ద్వారా వస్తున్న జీతాలు సరిపోవడం లేదని, ఇదే విషయాన్ని మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగందని, వెంటనే అమలు చేయాలని ఆదేశించడం అభినందనీయమన్నారు. ఫలితంగా బోర్డులో పనిచేస్తున్న 3991 మందికి లబ్ది చేకూరుతుందని, ఒక్కో కార్మికుడికి రూ.4వేల నుంచి రూ.5వేల వరకు వేతనాలు పెరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్, నాయకులు ఆంజనేయులు, ప్రవీణ్, బి.కుమార్, బాబు, నరేందర్, హరీష్, మురళీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: రామ్‌నగర్ డివిజన్‌లో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు స్థానిక కార్పొరేటర్ రవిచారి పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లోని ఎస్ఆర్‌కె.నగర్, హరినగర్ తదితర ప్రాంతాలలో మంచినీరు, డ్రైనేజీ సమస్యలపై స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతంలో పర్యటించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారుల వద్ద సమస్యను ప్రస్తావించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ రవిచారి హామీ ఇచ్చారు. డివిజన్‌లో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకుంటానని, ప్రజలు కూడా తాము చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటును అందించాలని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే వెనువెంటనే సంబంధిత అధికారుల వద్ద ప్రస్తావించి పరిష్కరించడానికి కృషిచేస్తానన్నారు.

## మరోపతకం సాధించిన స్విమ్మర్ 'గంధం క్వీనీ'




హైదరాబాద్,జూన్ 28, ప్రభాతవార్త: అంతర్జాతీయ అండర్ వాటర్ ఫిన్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ స్వీమ్మర్ "గంధం క్వీనీ విక్టోరియా "మరోపథకం సాధించింద.ఇ ఈజిప్టు రాజధాని కైరోలో ఈనెల 24 నుంచి 27వరకు జరిగిన పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా 48దేశాల నుంచి పాల్గొనగా, భారత దేశం నుంచి స్విమ్మర్ గంధం క్వీని 200మీటర్ల విభాగంలో పాల్గొని 2వ స్థానంలో నిలిచింది. మరో రజతపతకం సొంతం చేసుకుని రికార్డుల్లోకి ఎక్కింది. ఈనెల 25న 400మీటర్ల మహిళల విభాగంలో స్విమ్మింగ్ పోటీలో గంధం క్వీని పాల్గొని రజతపతకం సాధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ బర్కత్‌పురా ప్రాంతానికి చెందిన స్వీమ్మర్ గంధం క్వీని భారతదేశం తరపున అంతర్జాతీయ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని రజతపతకాలు సాధించడం పట్ల రాష్ట్ర క్రీడామంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తోఆపటు పలువురు ప్రముఖులు క్వీనికి అభినందనలు తెలిపారు.



అడ్డగుట్టలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు ఆదం విజయ్ కుమార్, హంసరాజ్

## బిజెపితోనే అభివృద్ధి : ఆదం విజయ్ కుమార్

అడ్డగుట్ట, జూన్ 28 ప్రభాతవార్త: కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆదం విజయ్ కుమార్ తెలిపారు. బిజెపి పిలుపు మేరకు బుధవారం అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన మహా జనసంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించి బిజెపి 9యేండ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిధులతో వెంకట్ నగర్‌లో ఏర్పాటు చేసిన నూతన బోర్‌వెల్‌ను ఆదం విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగుట్టలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సీ మోర్చా కన్వీనర్ జి.హంసరాజ్, బిజెపి నాయకులు మహేందర్, రాజు, సాయిబాబా పాల్గొన్నారు.


## పివి చిత్రపటానికి నివాళులు



దివంగత భారత మాజీ ప్రధానమంత్రి పివి.నర్సింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

అఫ్జల్‌గంజ్, జూన్ 28 ప్రభాతవార్త: దేశ శ్రేయస్సు కొరకు దివంగత మాజీ ప్రధానమంత్రి పి.వి నర్సింహ్మా రావు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు బిఆర్ఎస్ నాయకులు,గడ్డం గంగాధర్ ఫౌండేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం దివంగత మాజీ ప్రధానమంత్రి పివి నర్సింహ్మారావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పివి నర్సింహ్మారావు చిత్రపటానికి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పూల మాల వేసి నివాళ్లు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాథ్ స్వామి రథయాత్ర



జగన్నాథ్ స్వామి రథ యాత్రలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 28 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో బుధవారం శ్రీ జగన్నాథ్ రథయాత్ర అత్యం త వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివా స్‌రెడ్డి పూరీ జగన్నాథ్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, ఆలేటి శ్రీ కాంత్‌రెడ్డి, లక్ష్మధర్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, గణేష్ గోపాల్,దేవేందర్,ప్రతాప్,హిమాన్స్,సుబ్రోత్,పూరి జగన్నాథ్ రథ యాత్ర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## తొలగించిన బిసికులాలను బిసి జాబితాలో చేర్చాలి

**బిసి కమిషన్ చైర్మన్‌కు 26కులాల జేపీసీ వినతి**



బిసిజాబితాలో చేర్చాలని చైర్మన్‌కు విన్నవిస్తున్న ఆళ్ల రామకృష్ణ,సత్యనారాయణ తదితరులు

హైదరాబాద్, జూన్ 28,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26కులాలను వెంటనే బిసి జాబితాలో కలపాలని బిసికమిషన్ చైర్మన్ ,సభ్యులను తొలగించబడ్డ 26కులాల జేపీసీ విన్నవించింది. ఈమేరకు బుధవారం ఖైరతాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ,సభ్యులను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా జేపీసీ చైర్మన్ ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడానడక వివక్షతో ఏకపక్షంగా రాజ్యాంగ విరుద్ధంగా 26కులాలను బిసి జాబితా నుంచి తొలగించడం అన్యాయమన్నారు. గత ఆరుదశాబ్దాలుగా హైదరాబాద్‌లో స్థిరపడి వృతికులాల వారు తెలంగాణలోనే నివసిస్తున్నారని వీరిలో అత్యధికంగా భవననిర్మాణ కార్మికులు, వడ్రంగి, టైలరింగ్, స్కిల్డ్, చిరువ్యాపారులుగా,రోజువారి కులీలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. రిజర్వేషన్ల నుంచి ఈ26కులాలను తొలగించడం వల్ల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజుల రియంబర్స్‌మెంట్, అడ్మిషన్లు, వివిధ రంగాల్లో జరిగిన ఉద్యోగ నియామకాల్లో తీవ్ర నష్టం జరుగుతందన్నారు. గతంలో సిఎం కెసిఆర్ దృష్టికి సైతం తీసుకెళ్ళామని ..బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య సైతం అసెంబ్లీలో అనేక పర్యాయాలు అసెంబ్లీలో ప్రస్తావించారన్నారు. ముఖ్యంగా గవర, శెట్టిబలిజ, తూర్పు కాపు, పొందర కులాను తదితర కులాలను బిసిలుగా తిరిగి కమిషన్ గుర్తించి అనుకూల నివేదికలను, రాష్ట్ర ప్రభుత్వం ,సుప్రీంకోర్టుకు సమర్పించాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో నాయకులు పి.వి.వి సత్యనారాయణ, కర్రి రాజశేఖర్, మల్ల సావిత్రి, ఎస్.వెంకటేశ్వర్‌రావు, సురీ అప్పారావు, ఆళ్ల యుగందర్, మల్లాది లక్ష్మీ, వేణు పాల్గొన్నారు.

## సబ్జిమండి నల్లపోచమ్మ-మహాంకాళి దేవి ఆలయాల కమిటీ అధ్యక్షునిగా ప్యాట నందకిషోర్

మెహిదీపట్నం, జూన్ 28, ప్రభాతవార్త : కార్వాన్ సబ్జిండి నల్లపోచమ్మ – మహాంకాళి దేవి ఆలయాల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ప్యాట నందకిషోర్, ఉపాధ్యక్షులుగా ఆనందేశి విజయ్‌కిషోర్, కట్ట లింగం, ప్రధాన కార్యదర్శిగా కుడుముల రాకేష్ కుమార్, సలహాదారులగా కట్ట రాజయ్య, కట్ట శివరాజ్, జలగరి వేణు, బుర్ర వేణు, కట్ట నర్సింగ్‌రావు, ఆవుశెట్టి శ్యాంసుందర్, గాండ్ల నీరంజన్‌బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్యాట నందకిషోర్ మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన సబ్జిమండి నల్లపోచమ్మ, మహాంకాళి దేవి ఆలయాల కమిటీ అధ్యక్షునిగా నియమితులు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సంవత్సరం జరిగే 101 సంవత్సరాల బోనాల ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తుల సహాయంతో అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నూతన అధ్యక్షులు ప్యాట నందకిషోర్‌ను ఘనంగా సన్మానించారు.

## మోడీ పాలన పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారు

**బిజేపీ మహాంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి**



ఇంటింటికి బిజెపి కరపత్రాలను అందజేస్తున్న మేకల సారంగపాణి

తార్నాక, జూన్ 28 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోది పాలన పట్ల ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారని బిజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి పేర్కొన్నారు. అదిష్టానం పిలుపుమేరకు ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా శాంతినగర్, లాలాగూడ బూత్‌నెం.110లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేకల సారంగపాణి ముఖ్య అతిథులుగా హాజరై గడపగడపకు తిరుగుతూ నరేంద్రమోది ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ బిజెపికి మద్దతు తెలుపాలని ఆయన ప్రజలను కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతి మయమైందని రానున్నది బిజెపి ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్‌ను గద్దెదింపేందుకే బిజెపి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, ప్రకాష్ గౌడ్, శారదా మల్లేష్, కన్నాభిరాం, జమ్మికుంట వేణు, ఎస్‌కె. సురేందర్, లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రవణ్,రాజు జైన్, దేవుడు కుమార్,శంకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీతాఫల్‌మండిలో ఇంటింటికి బిజెపి



సీతాఫల్‌మండిలో ఇంటింటికి బీజేపీ కార్యాక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి

సికింద్రాబాద్, జూన్ 28 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా సికింద్రాబాద్ నియోజకవర్గంలో కూడా కుటుంబ పాలన నడుస్తోందని గ్రేటర్ హైద్రాబాద్ మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి అన్నారు. ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా సీతాఫల్‌మండి డివిజన్ టీఆర్‌టీ క్వార్టర్స్‌లో బండ కార్తీకరెడ్డి ఇంటింటికి తిరుగుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ పాలనతో పాటు కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి వస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కార్తీకరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్, సికింద్రాబాద్‌లో పద్మారావు గౌడ్‌లు పూర్తిగా కుటుంబ పాలన కొనసాగిస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పి కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేలా ప్రజలు ఎన్నకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా, నాగేశ్వర్‌రెడ్డి, నరహరి, రాజేశ్వర్ రావు, బీజేవైఎం అధ్యక్షుడు అరవింద్ చందుపట్ల, ప్రభుగుప్త, కృష్ణ, మణేష్, వాసు, రాహుల్, మహేష్‌యాదవ్, శర్వాణ్, నరసింహ్మా, హర్షవర్ధన్‌లు పాల్గొన్నారు.

## పివి దేశానికి చేసిన సేవలు మరువలేని

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్**



పి.వి.చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న రామన్‌గౌడ్

హైదరాబాద్, జూన్ 28 ప్రభాతవార్త: మాజీ ప్రధాని పి.వి.నర సింహారావు దేశానికి చేసిన సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్ చెప్పారు. పి.వి.జయం తిని పురస్కరించుకుని బుధవారం పి.వి.ఘాట్‌లో సమాధికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహు భాషాకోవిదుడైన పి.వి. ఏ దేశం వెళ్ళిన ఆక్కడి భాషను మాట్లాడి అశ్చరపరిచేవారని, గొప్ప రాజకీ య దురంధురుడని, ఆనేక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ప్రముఖులతో కలిసి ఉద్యమించారని ఆయన గుర్తు చేశారు.

## అతిపిన్న వయస్సులో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు



తానురచించిన పుస్తకాలను మీడియాకు చూపుతున్న అన్యగార్గ్

హైదరాబాద్, జూన్ 28,ప్రభాతవార్త: ఏడేళ్లకే అద్భుతమైన రచయిత్రిగా పేరు గాంచిన అన్యగార్గ్ తన అసాధారణమైన ప్రతిభతో సాహిత్య ప్రపంచం గెలుచుకోని ఎన్నో ప్రశంసలను అందుకుంది. ఈమేరకు బుధవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గార్గ్ తన ఆలోచనలు మీడియాతో పంచుకుంది. పాంటసీ నవలలు చదవాలనే తన ప్రేమే పుస్తకాలు రాయడానికి ప్రేరేపించిందని వెల్లడించింది. 80కిపైగా పుస్తకాలు చదివి తన స్వంత కథలను ఊహించుకుని రాయాలని భావించానని తెలిపింది. వారానికి ఒకసారి లైబ్రరీ సందర్శించడం సృజనాత్మక రచన పట్ల అభిరుచి పెంపొందించడంలో కీకలపాత్ర పోషించిందని తెలిపారు. కాగా అన్యత తొలి పుస్తక ధారావాహిక "ఐసివై మ్యాజిక్ " సాహిత్య ప్రపంచంలో మంచి గుర్తింపు సాధించింది. మంత్ర ముగ్దమైన కథలతో పాఠకులను ఆకర్షించింది. మొదటివిడత "ఐసి మ్యాజిక్ –ఓషన్ ఫెయిరీస్" వెంటనే ఛార్టులలో అగ్రస్థానానికి చేరుకుంది. అలాగే సింగపూర్ నేషనల్ లైబ్రరీ ఆమె రచనలను ఎంపిక చేసింది. ఈప్రతిష్టాత్మక గుర్తింపు ఐసివై మ్యాజిక్ సిరీస్‌లో అన్య అసాధారణమైన కథచెప్పే సామర్థ్యాలు ,ఊహాత్మక ప్రపంచ నిర్మాణానికి నిదర్శనం. అన్య అద్భుతమైన ప్రతిభ, ఆంగ్ల కథల రచన పట్ల అంకితభావాన్ని మహిళా పబ్లిక్ స్కూల్ గుర్తించి అవార్డుతో సత్కరించింది. ఈమీడియా సమావేశంలో అన్యతల్లి పూజా గార్గ్, తాత అజయ్‌కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## 'భక్తి స్వరామృత ధార' పేరుతో భక్తి సంగీత మకరందం

చిక్కడపల్లి, జూన్ 28 ప్రభాతవార్త: 'భక్తి స్వరామృత ధార' పేరుతో నిర్వహించిన భక్తి సంగీత మకరందం కార్యక్రమం మోహన్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత, వ్యాఖ్యానబ్రహ్మ పిఎంకె.గాంధీ అధ్యక్షతన జరిగింది.

# ముమ్మరంగా సాగుతున్న అందెల గడప గడపకు బిజెపి



పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భోజనం చేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గడప గడపకు బిజెపి కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నది. మొదటి విడత కింద శ్రీరాములు యాదవ్ ఇటీవల కార్పొరేషన్‌లో జన సంపర్క్ అభియాన్-గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతిరోజు కార్పొరేషన్‌లోని డివిజన్లలో అందెల పాదయాత్రలు సాగుతున్నాయి. డివిజన్‌లో నిర్దేశించిన ఖాళీ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్న టెంట్లలో మధ్యాహ్నం బస, రాత్రి నిద్ర చేస్తూ అందెల గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం. జన సంపర్క్ అభియాన్ కార్యక్రమాలకు విచ్చేసి తనతో పాటు పాదయాత్రలు చేస్తున్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సైతం అన్ని ఏర్పాట్లు చేస్తుండడం విశేషం. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న అందెల బృందానికి ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం ఏర్పాట్లు ప్రతి రోజూ చేస్తుండడం గమనార్హం. జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డివిజన్లలో సమస్యలను పరిశీలిస్తూ ప్రజలను కలిసి వారి సాధక బాధలు వింటూ ప్రధాని నరేంద్ర మోడి పథకాలను వివరిస్తూ వాటికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ అందెల ముందుకు సాగుతున్నారు.

**అల్మాస్‌గూడలో సాగిన జన సంపర్క్ అభియాన్**

జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్‌లోని అల్మాస్ గూడ పరిధిలోని ప్రాంతాల్లో శ్రీరాములు యాదవ్ పాదయాత్రలు సాగాయి. రాజీవ్‌గృహకల్పలో కార్పొరేటర్లు జెనిగె పద్మాఅయిలయ్య యాదవ్, రామిడి మాధురివీరకర్ణారెడ్డి ఆధ్వర్యంలో వారి డివిజన్లలోని కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి స్థానిక సమస్యలను తెలుసుకొని మోడి పథకాలను ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పార్టీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి,గౌర రమాదేవిశ్రీనివాస్, బంగారు అనితారాణిప్రభాకర్, కార్పొరేటర్ రాత్లావత్ నీలారవినాయక్, నాయకులు నడికుడ యాదగిరి, మద్ది రాజశేఖర్ రెడ్డి, రామిడి శూరకర్ణారెడ్డి, పెత్తుల్ల పుల్లారెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, తోట ప్రతాప్‌రెడ్డి, రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పహాడీ దర్గా రాంపు రోడ్డుకు అదనంగా రూ.4.65 కోట్లు మంజూరు : మంత్రి

**సరూర్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని పహాడీ షరీఫ్ దర్గా రాంప్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అసంపూర్తి రోడ్డు పనులను పూర్తి చేయడానికి మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి రూ.4.65 కోట్లను మంజూరు చేయించారు. రాష్ట్రంలోని అతి పురాతనమైన దర్గాలో ప్రసిద్ధి చెందిన పహాడీషరీఫ్ బాబా షర్పుదీన్ దర్గా సిసి ర్యాంపు రోడ్డు నిర్మాణానికి గతంలో మంత్రి రూ.9.60 కోట్లను మంజూరు చేయించగా పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి.దీంతో స్పందించిన మంత్రి గుట్టపైకి నేరుగా వాహనాలు వెళ్లడానికి వీలుగా రోడు నిర్మాణం, పార్కింగ్ వసతితో పాటు అసంపూర్తి పనులను పూర్తి చేయడానికి అదనంగా రూ.4.65 కోట్లు మంజూరు చేయించారు. ఈ మేరకు మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిధులను విడుదల చేయించినందుకు దర్గా కమిటీ సభ్యులు, జల్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన మైనారిటీలు హర్షం వ్యక్తం చేసి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం : అధ్యక్షులు సత్యనారాయణ



మీర్‌పేట్‌లో ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**కుషాయిగూడ, జూన్ 28 ప్రభాతవార్త :** వార్షిక సంవత్సరంలో క్లబ్ తరపున 2 సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్ పేట్ నూతన క్లబ్ అధ్యక్షులు సంగిశెట్టి సత్యనారాయణ పేర్కొన్నారు. ఉస్మానియా రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకట రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరైన 2023 24 లైవ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్‌పేట్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ విధానాల అనుసారం శాశ్వత ప్రాజెక్టుల రూపకల్పనకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రత్యేక సేవా కార్యక్రమాలను గ్రామాలకు సైతం నిరుపేదలకు అండగా నిలిచే క్రమంలో కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళిక రూపొందిస్తామన్నారు. డాక్టర్ రాజయ్య ఈ సందర్భంగా యోగ ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్ సీనియర్లు కృష్ణ ప్రసాద్, ఇన్నారెడ్డి, లక్ష్మీ మూర్తి, శ్యాం ప్రసాద్, హరికృష్ణారెడ్డి, మల్లికార్జున్ నూతన కార్యవర్గం అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి వీరభద్రరావు మాజీకార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ శ్రీనివాస్, మల్లేష్, ఇన్‌స్టాలేషన్ ఛైర్‌పర్సన్ జగదీశ్వర్‌రెడ్డి, పర్సన్ అయిత సత్తయ్య,, సత్యరెడ్డి, కే రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పివి నేటి తరానికి ఆదర్శప్రాయుడు: హరిగౌడ్



పివి నర్సింహారావు జ్ఞానభూమి వద్ద నివాళులర్పిస్తున్న లింగాల హరిగౌడ్

**సైదాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** తెలుగుతేజం దివంగత మాజీ ప్రధాన మంత్రి పివి నర్సింహారావు 102వ జయంతిని పురస్కరించుకుని నెక్లెస్ రోడ్డులోని పివి జ్ఞాన భూమి వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పివి శత జయంతి ఉత్సవాలకు రూ.100కోట్లు ఖర్చుచేస్తామన్న ముఖ్యమంత్రి కెసిఆర్ కోటి రూపాయలు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. పివి సమాధి వద్ద కెసిఆర్ నివాళులర్పించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌కుమార్, చంద్రకుమార్, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులకు నిధులు ఇవ్వాలని కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి




కమిషనర్ లోకేష్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్

**నాచారం, జూన్ 28 ప్రభాతవార్త:** నాచారం డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు ఇవ్వాలని కోరుతూ బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్‌కు స్థానిక కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ వినతి పత్రాన్ని అందించారు. విఎస్‌టీకాలని, రామిరెడ్డినగర్, కార్తికేయనగర్, రాఘవేంద్రనగర్, భవానినగర్ తధితర ప్రాంతాల్లో సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలని కమీషనర్‌కు కార్పొరేటర్ వినతిపత్రాన్ని అందజేశారు. దీంతోపాటు ఎర్రగుంట హిందు స్మశాన వాటికను వైంకుఠధామంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు పూర్తి చేయడం జరిగిందని కమీషనర్‌కు చెప్పారు. ప్రతిపాదనలు తమకు అందినవెంటనే నిధులు మంజూరు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి



పివి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**తుర్కయంజాల్, జూన్ 28 ప్రభాతవార్త :** దేశ అత్యున్నత రాజకీయ సింహాసనాన్ని సగర్వంగా చేపట్టి భారత దేశాన్ని దిగ్విజయంగా ఏలిన తెలుగు తేజం మన తెలంగాణ ముద్దు బిడ్డ, మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు అని టిపిసిసి ప్రధాన కార్యదర్శిలు చారకొండ వెంకటేష్, కొత్తకుర్మ శివకుమార్, చిలుక మధుసూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్ పేర్కొన్నారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు 102వ జయంతి సందర్భంగా తుర్కయాంజల్ మున్సిపాలిటీలోని రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పి.వి దేశానికి చేసిన సేవలు మరవలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికే ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు కుతూబ్ అలీ, నాయకులు మంఖాలదాస్, కుంట గోపాల్‌రెడ్డి, కాకుమాను చెన్నయ్య, గుడ్ల అర్జున్, ఎల్మేటి వెంకట్‌రెడ్డి, గుండా శ్రీశైలం, గుండా నరసింహ, లిక్కి వెంకటరెడ్డి, రాయబండి వెంకటేష్‌చారి, రూపేష్, చెక్క ధనరాజ్, ఆనంద్‌గౌడ్, వస్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీ విగ్రహానికి బిఆర్ఎస్ నేతల నివాళి



పీవీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అరవింద్‌శర్మ, నగేష్

**ఎల్.బి.నగర్, జూన్ 28 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్లో మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు జయంతి కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.అల్కాపురిచౌరస్తాలోని పీవీ విగ్రహానికి మహేశ్వరం నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆర్కేపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాజీద్, గొడుగు శ్రీనివాస్, కంచర్ల శేఖర్, సిద్ధగోని వెంకటేష్ గౌడ్, లింగస్వామిగౌడ్, జగన్ మోహన్‌రెడ్డి, శ్యాంగుప్తా, మురళీధర్‌రెడ్డి, దేవేందర్, ముచ్చింతల జగన్, నవీన్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, అల్లావుద్దీన్‌పటేల్, పబ్బు శేఖర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు : కార్పొరేటర్ మినాజుద్దీన్



ఫాకో మిషన్ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మినాజుద్దీన్ తదితరులు

**మలక్‌పేట, జూన్ 28 ప్రభాతవార్త :** మలక్‌పేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినాజుద్దీన్ పేర్కొన్నారు. మలక్‌పేట ఏరియా ఆసుపత్రి ఆఫ్తమాలజీ వార్డులో ఫాకో మిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఏర్పాటు చేసి ఫాకో మిషన్ అత్యంత అధునాతనమైనదని, దీంతో వైద్యులు అత్యుత్తమ వైద్య సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. ఏరియా ఆసుపత్రిని కార్పొరేటర్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్దడం అభినందనీయమని ఆసుపత్రి వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ త్రిలోక్‌శ్యాం, ఆర్ఎంఓ మల్లికార్జునప్ప, ప్రోగ్రాం ఆఫీసర్ సునీత, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**తుర్కయంజాల్, జూన్ 28 ప్రభాతవార్త :** జూలై 2న కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాజీవ్ ఆన్ లైన్ క్విజ్ కాంపిటీషన్‌లో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని రొక్కం సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మున్సిపాలిటీ కాంగ్రెస్‌అధ్యక్షులు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ఆన్ లైన్ క్విజ్ నియోజకవర్గం కోఆర్డినేటర్ టీపీసీసీ ప్రధానకార్యదర్శి డాక్టర్ చారగొండ వెంకటేష్, టిపిసిసి ప్రధానకార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్స్ ఫ్లోర్ లీడర్ కోశికకే ఐలయ్య, మల్లేష్, కుంట గోపాల్ రెడ్డి.. నాయకులు కాకుమాను చిన్నయ్య, అలీ భాయ్, మంకాల దాసు, లిక్కి వెంకటరెడ్డి, గుడ్ల అర్జున్, సుర్వి ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో కనీస అవసరాలను తీర్చలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం : సామ రంగారెడ్డి



ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న సామ రంగారెడ్డి తదితరులు

**వనస్థలిపురం, జూన్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలను తెలియజేస్తూ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా హస్తినాపురం డివిజన్‌లోని వెంకటేశ్వరా కాలనీ ఫేస్-1, ఫేస్-2 కాలనీలలో బిజెపి అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూట్ల రాయి తీయలేనోడు ఏట్ల రాయి తీయడానికి వెళ్ళాడట అన్న చందంగా ఉంది మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పరిస్థితి అని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా అవసరాలను తీర్చలేని కెసిఆర్, దేశ్ కి నేత అంటూ దేశం మొత్తం తిరగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు కనీసఅవసరాలు కూడా కల్పించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. వెంకటేశ్వరకాలనీలోని ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు ఇక్కడ కనీస అవసరాలు లేవని, ఒకే గదిలో మూడు తరగతులకు సంబంధించిన విద్యార్థులను కూర్చోబెట్టి ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారని ఇలాచేయడం వల్ల విద్యార్థులు ఏ విధంగా విద్యను అభ్యసిస్తారని ఆయన ప్రశ్నించారు. కార్పొరేట్ విద్య సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తె ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో సరైన మౌలిక వసతులు, స్కావెంజర్స్, స్వీపర్లు లేకపోవడంతో అధ్యాపకులు ఆ విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పదవులు కాపాడుకోవడమే కాకుండా పేద విద్యార్థుల గురించి కూడా ఆలోచించాలని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యలపై కూడా దృష్టి పెట్టాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నరేష్‌యాదవ్, రాజేంద్రప్రసాద్, అమరేందర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, సాయికిషోర్, రాజుగౌడ్, కోట్ల శివ, మాధవరెడ్డి, జీవన్‌రెడ్డి, అరుణసింగ్, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి పివీ : దేప



పీవీ నరసింహారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 28 ప్రభాతవార్త :** భారతదేశంలో పీవీ.నరసింహారావు విప్లవాత్మకమైన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ అల్కాపురి చౌరస్తాలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు జయంతి సందర్భంగా పీవీ విగ్రహానికి భాస్కర్‌రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాది నాయకుడు అని తెలిపారు. కుంటుపడుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత పీవీ సొంతం అన్నారు. తెలంగాణకు చెందిన మహోన్నత నాయకుడు కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్‌రావు, తలాటి రమేష్‌నేత, బోడ్డుపల్లీ మహిందర్, ఎన్ఎస్‌యుఐ శివ, విజయ్, రాజునాయక్, భాస్కర్‌నాయక్, ప్రేమ్‌నాయక్, పగడాల శ్రీశైలం, మణికంఠ, కళ్యాణ్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, విప్లవ్‌రెడ్డి, శ్రీధర్, శ్రవణ్ కురుమ, అనుదీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్

**కుషాయిగూడ, జూన్ 28 ప్రభాతవార్త :** పండుగలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. బక్రీద్‌పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ముస్లిం నాయకులతో ఆయన పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. బక్రీద్ పర్వదినంలో ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్లు ఉపేందర్‌యాదవ్, భద్రయ్య, ప్రసాద్, వేణుమాధవ్, షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# మజీదు నిర్వాహకులకు ప్లాస్టిక్ బ్యాగుల పంపిణీ

**సైదాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ సందర్భంగా సైదాబాద్ డివిజన్ పరిధిలోని మజీదుల నిర్వాహకులకు కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి, ఐఎస్‌సదన్ డివిజన్‌లోని మజీదు నిర్వాహకులకు యాకుత్‌పుర టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డిలు బుధవారం ప్లాస్టిక్ బా గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ క్రీద్ పండుగ నాడు వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్లాస్టిక్ బ్యాగులలో వేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో అజీజ్, రషీద్, అబ్రార్, ఫయాజ్, మెట్టు భాస కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ కాలనీ శివాలయ అభివృద్ధికి మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్థిక సహాయం



రూ.లక్ష 16వేలను చెక్కును అందిస్తున్న కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి

**నేరెడ్‌మెట్, జూన్ 28 ప్రభాతవార్త :** మైనంపల్లి సోషల్ సర్వీస్ ద్వారా పేద ప్రజలకు, కాలనీలో ఆర్థిక సహాయం కోరే ఆలయాలకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని మల్కాజిగిరి సర్కిల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఛైర్మన్ నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని ఆర్.కె.పురం సంతోష్‌కాలనీలో శివాలయానికి ప్రధానద్వారం, బాత్‌రూంకు ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు బుధవారం రూ. లక్ష 16వేల రూపాయలను మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ మైనంపల్లి సోసల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంతో మందికి ఆర్థిక సహయం అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గపరిధిలో రానున్నరోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్సార్ ప్రసాద్, చెన్నారెడ్డి, మహేష్, రఘుపతి, శోభ, రమాదేవి, నాగమ్మ, నవనీత, ఆర్తి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలి



డీజీపీకి వినతిపత్రం అందిస్తున్న చాడవెంకట్‌రెడ్డి, నాయకులు

**హయత్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** సీపీఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరుతూ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పల్లావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణ డీజీపీ అంజనీకుమార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూర్ రెవెన్యూ పరిధిలోని 215 నుంచి 224 సర్వేనెంబర్ల వరకు ఉన్న 100 ఎకరాల భూదాన భూమిలో 10వేల మంది నిరుపేదల గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. స్థానిక రెవెన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై గుడిసెలను తొలగించేందుకు యత్నిస్తున్నారని వివరించారు. ఈక్రమంలో గుడిసెవాసులకు అండగా నిలుస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు నాయకులు పాల్మాకుల జంగయ్య, ఆందోజు రవీంద్రాచారి, ముత్యాల యాదిరెడ్డి, పర్వతాలు, సామిడి శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ పబ్బుతిలక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్‌లతో పాటుమరికొందరిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఆచార్య వినోబాభావే భూదాన భూములను పేదలకు పంచడానికి సేకరించాడని, సదరు భూములకు నకిలీ పత్రాలు సృష్టించి పోలీసులు, రెవెన్యూ అధికారుల అండతో వాటిని కాజేయాలని కొందరు వ్యక్తులు యత్నిస్తున్నారని వివరించారు. భూదాన భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సీపీఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# హనుమంతరావు సేవలు చిరస్మరణీయం

**ఎల్.బి.నగర్, జూన్ 28 ప్రభాతవార్త :** ట్రేడ్ అసోసియేషన్ సంక్షేమం, అభివృద్ధికోసం లింగాల హనుమంతరావు చేసిన సేవలు చిరస్మరణీయమని గడ్డిఅన్నారం ట్రేడ్ అసోసియేషన్ అధ్యక్షుడు తులసి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మార్గం రమేష్ పేర్కొన్నారు. గడ్డిఅన్నారం ట్రేడ్ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షుడు లింగాల హనుమంతరావు సంతాపసభ బుధవారం కొత్తపేటలోని మినర్వా హోటల్‌లో నిర్వహించారు. హనుమంతరావు చిత్రపటంవద్ద అసోసియేషన్ ప్రతినిధులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రేడ్ అసోసియేషన్ను ప్రతినిధులను అందర్నీ సమన్వయ పరుస్తూ అసోసియేషన్ సంక్షేమంకోసం హనుమంతరావు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారులు పి.చక్రధర్‌రావు, సతీష్‌గోయల్, జాయింట్‌సెక్రెటరీ వి.శ్రీనివాస్‌బాబు, కోశాధికారి శంకర్‌పటేల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాల్‌రాజ్‌గుప్తా, రాజేష్ లోయ, ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరించాలి : మదన్‌మోహన్‌రావు

**మలక్‌పేట, జూన్ 28 ప్రభాతవార్త :** పెన్షనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ అధ్యక్షుడు కె.మదన్‌మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎన్.వినయ్‌కుమార్‌లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం జెఎసి ఛైర్మన్ లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ఐక్యత ఉద్యమం అవసరమని నిర్ణయించి పలు పోరాట కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా బుధవారం కలెక్టర్ల కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి వినతి పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా జూలై 12వ తేదీన ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత ఇహెచ్ఎస్ వర్తింప చేయాలనన్నారు. 2వ పిఆర్‌సి నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని, కొత్త పెన్షన్ విధానం రద్దుచేయాలని, ఓపిఎస్‌ని పునరుద్ధరించాలని, పెన్షనర్లందరికీ తెలంగాణ ఇన్సెంటివ్ వర్తింపచేయాలన్నారు.

# రిక్వెస్ట్ బస్సు స్టాప్ ప్రారంభం : రాగుల




రిక్వెస్ట్‌బస్సు స్టాప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగుల తదితరులు

**వనస్థలిపురం, జూన్ 28 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్‌లోని ప్రశాంతి నగర్‌కాలనీ, వనస్థలిహిల్స్‌కాలనీ ప్రజలకోసం రిక్వెస్ట్‌బస్సు స్టాప్‌ను ప్రశాంతి నగర్‌కాలనీ ఆధ్యక్షులు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతినగర్, వనస్థలిహిల్స్ కాలనీల ఆధ్యక్షులు గోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి యాదిరెడ్డి, బాలాజీ, ప్రసాద్, భుజంగరెడ్డి, యుగేందర్‌రెడ్డి, కృష్ణమోహన్ పాల్గొన్నారు.

# అన్ని కాలనీలలో మౌళిక సదుపాయాలు కల్పిస్తాం : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని చివరి కాలనీవరకు కనీస సదుపాయాలను కల్పించి ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తానని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సీతారాంపురం కాలనీలో కొనసాగుతున్న మంచినీటి పైప్‌లైన్ పనులను ఆయన బుధవారం పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి తాగునీటి పైప్‌లైన్ లేని కాలనీలను గుర్తించి త్వరలోనే పైప్‌లైన్ వేయిస్తామన్నారు. ఈమేరకు అధికారులకు తగిన సూచనలిచ్చారు.

# పీవీకి నాగోల్ డివిజన్ నాయకుల నివాళులు

**ఎల్.బి.నగర్, జూన్ 28 ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి పివి.నరసింహారావు జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గవ్వ శ్యామ్‌సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అల్కాపురి చౌరస్తాలోని పివి.నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు సతీష్‌యాదవ్, గుమ్మడి వెంకట్‌రెడ్డి, శ్యామల యాదగిరి, రాంకోటి, నాగరాజు, లింగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుర్కయాంజల్ మున్సిపాలిటీ కొహెడలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం : బూర

**తుర్కయంజాల్, జూన్ 28 ప్రభాతవార్త :** ఇంటింటికి బీజేపీ పార్టీలో భాగంగా తుర్కయాంజల్ మున్సిపాలిటీ కొహెడలో నిర్వహించిన స్థానిక బిజెపి నాయకుల ముఖ్య సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి ప్రచారం నిర్వహించి మోడీ 9 ఏండ్లలో చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల అభ్యున్నతి పాటుపడ్డారని అన్నారు. దేశ ఆర్థిక సమగ్రత స్వభావం కోసం దేశంలో అహర్నిశలు పని చేస్తున్న గొప్ప వ్యక్తి మోడీ అని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకోసం తపిస్తారని ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం సమగ్రత భావంతో కుల మత ప్రాంత విభేదాలు లేకుండా దేశం యొక్క సార్వభౌమత్వాన్ని కాపాడుతున్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల బాల్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్, నాయకులు యాంజల శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రాంరెడ్డి, బచ్చిగళ్ల రమేష్, కొత్త చంద్రరెడ్డి, నరసింహారెడ్డి, రామిడి మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.